క్లుప్తంగా

మహిళలకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి: గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ రవి తెలిపారు. టైలరింగ్, బ్యూటీ పార్లర్, మగ్గంలో 30రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, జనగామ, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పించనున్నట్లు తెలిపారు. 18నుంచి 45 ఏళ్ల వయస్సు గల, తెల్లరేషన్ కార్డు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 4 పాస్‌సైజ్ ఫొటోలు, రేషన్, ఆధార్‌కార్డులతో పాటు విద్యార్హత ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలతో ఏప్రిల్ 1వరకు హసన్‌పర్తిలోని సంస్కృతి విహార్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 97040 56522 నంబర్‌లో సంప్రదించాలని డైరెక్టర్ కోరారు.

చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్



కాజీపేట: తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా కాజీపేట పట్టణానికి చెందిన గుర్రపు కరుణాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ నుంచి సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ జిల్లాలో సంఘం పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా నియమించిన సంఘం నాయకులకు కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

శతాధిక వృద్ధుడి మృతి



కొమ్మాలు (ఫైల్)

మామునూరు: ఖిలా వరంగల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు లక్క కొమ్మాలు (105) అనారోగ్య సమస్యలతో ఆదివారం రాత్రి మృతి చెందారు. మృతుడికి ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. కొమ్మాలు మృతదేహంపై గ్రామస్తులు పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం బాధితులను పరామర్శించారు.

సీపీని కలిసిన పోలీస్ అధికారులు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను ఇటీవల వరంగల్ ఏసీపీగా నియమితులైన బి.నందిరాం నాయక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లు, ఇతర విభాగాల్లో బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్లు సీపీని మర్యాద పూర్వకంగా కలిశారు. సీపీని కలిసిన వారిలో పోలీస్ అధికారులు శ్రీధర్, కిషన్, శివకుమార్, రమేష్, సువర్ణ, రవికుమార్, పవన్‌కుమార్, రాజు, క్రాంతికుమార్, నాగబాబు, సూర్యప్రసాద్, సత్యనారాయణరెడ్డి, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

హన్మకొండ: నిజమైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. హనుమకొండ సుబేదారిలో ప్రజా వేదిక ముఖ్య నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పథకంలో సొంత స్థలం లేని పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అలాంటి వారికి ప్రభుత్వమే ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇచ్చినప్పుడే ఈ పథకానికి సార్థకత చేకూరుతుందని చెప్పారు. సమావేశంలో ప్రజా వేదిక నాయకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మేకలు, గొర్రెలు మృతి



ప్రమాదకరంగా ఉన్న స్తంభం

ఖిలా వరంగల్: మేతకు వెళ్లిన రెండు మేకలు, రెండు గొర్రెలు మృతి చెందిన ఘటన సోమవారం మధ్యాహ్నం ఖిలా వరంగల్ మధ్యకోటలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం మధ్యకోట యాదవవాడకు చెందిన పిండి రాములు, కొమురమ్మ దంపతులు మేకలు, గొర్రెలు సాకుతూ జీవనం సాగిస్తున్నారు. రోజుమాదిరిగానే ఆదివారం ఉదయం మధ్యకోట శిల్పాల సమీపంలోని పంట పొలాలకు మేకలు, గొర్రెలను మేతకు తీసుకెళ్లారు. శిల్పాల ప్రాంగణం సమీపంలో స్తంభానికి విద్యుత్ సరఫరా అయి విద్యుదాఘాతంతో మూగజీవాలు మృతిచెందాయని బాధితులు వాపోయారు. తమను ఆదుకోవాలని వారు కోరారు.

పోచమ్మగుడి హుండీ లెక్కింపు

కాశిబుగ్గ: 19వ డివిజన్ కాశిబుగ్గలోని పోచమ్మ గుడి హుండీలోని కానుకలను స్థానికులు సమక్షంలో దేవాదాయ శాఖ అధికారులు సోమవారం లెక్కించారు. రూ.1,45,651 ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఆ సొమ్మును బ్యాంకులో జమ చేయనున్నట్లు వివరించారు. లెక్కింపు కార్యక్రమంలో ఈఓ శేషగిరి, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, సిబ్బంది సుమన్, స్థానికులు, కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, దాసరి రాజేష్, అంబి సాంబరాజు, రవి, చింత కృష్ణ, సమ్మక్క, రాజమణి, వెంకన్న, జంగం ప్రభాకర్, కుమ్మరి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



మడికొండ: మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ ప్రతాప్



మాట్లాడుతున్న సీఐ సుధాకర్ రెడ్డి

మడికొండ: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మడికొండ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు మడికొండలోని ఎంఎన్ఆర్ కాలనీలో పోలీసుల కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలతో నష్టాలు, సీసీ కెమెరాల ఉపయోగాలను వివరించారు. గుట్కా, గంజాయి, డ్రగ్స్ వినియోగంతో జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. మూఢనమ్మకాలపై మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై ఆట పాటలతో అవగాహన కల్పించారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు దివ్య, రాజబాబు, హెడ్ కానిస్టేబుల్ జయరాజ్, సిబ్బంది, కళాబృందం ఇన్‌చార్జ్ ఏఎస్సై నాగమణి, హెడ్ కానిస్టేబుల్ విలియం, సిబ్బంది రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమరాజు, చిరంజీవి, స్థానికులు పాల్గొన్నారు.

గుర్తింపులేని యాప్‌లపై జాగ్రత్త

కాజీపేట: గుర్తింపులేని యాప్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాజీపేట ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్ రెడ్డి అన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ నానాటికి సైబర్ నేరగాళ్లు నూతన తరహాలో మోసాలకు పాల్పడుతున్న విషయాలను గమనించి అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీపీ అంబర్ కిశోర్‌ఝా ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు చెప్పారు. అయినా చాలామంది మోసగాళ్ల వలలో చిక్కుకుని ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని అన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఆపద సమయంలో 100 నంబర్ డయల్ చేయాలని ఆయన అన్నారు.

కాజీపేట చౌరస్తా అభివృద్ధికి నిధులు



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని

కాజీపేట: ప్రజల చిరకాల వాంఛ అయిన కాజీపేట చౌరస్తా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాజీపేట చౌరస్తాలో రూ.1.50 కోట్ల వ్యయంతో సోమిడి బొడ్రాయి వరకు 60ఫీట్ల రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్, డివైడర్ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులకు ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీరజాలీ, మాజీ కార్పొరేటర్ జక్కుల రమ, సుంచు అశోక్, కాంగ్రెస్ నాయకులు ఎండీ.అంకూస్, భరత్, పి.ఆంజనేయులు, అమర్‌నాథ్, అజ్గర్, జయాకర్, బుర్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

బాండ్‌ల వివరాలు కోర్టులో సమర్పించాలి



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

హన్మకొండ: ఎలక్ట్రోరల్ బాండ్‌ల వివరాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెంటనే ఎన్నికల కమిషన్‌కు, సుప్రీంకోర్టుకు సమర్పించాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. హనుమకొండ నక్కలగుట్టలోని ఎస్‌బీఐ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రోరల్ బాండ్‌లను రద్దు చేస్తూ వెంటనే వివరాలు పంపాలని ఎస్‌బీఐకి గత నెలలో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. అయితే బీజేపీ ఒత్తిడితో ఇప్పటివరకు కోర్టుకు సమర్పించలేదని, దానికి నిరసనగా ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేస్తున్నట్లు చెప్పారు. ఎలక్ట్రోల్ బాండ్ వివరాలు మార్చి 6లోపు సుప్రీంకోర్టుకు సమర్పించాలని ఆదేశించినా ఎస్‌బీఐ ఇవ్వకపోవడాన్ని చూస్తే ఈ బ్యాంక్ ప్రజల కోసం కాకుండా బీజేపీ కోసం పనిచేస్తున్నట్లు తెలుస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, సంపత్, కే.లింగయ్య, బి.భాను నాయక్, నాయకులు కే.కుమార్, కిషోర్, డి.రాజేందర్, వి.రాజు, ఎం.రమ, సందీప్, స్రవంతి, కోమల, వినోద పాల్గొన్నారు.

రైలులో జనరల్ బోగీల సంఖ్య పెంచాలి



లేఖలు పోస్టు చేస్తున్న ప్రతినిధులు

హన్మకొండ: రైలులో జనరల్ బోగీల సంఖ్య పెంచాలని బోగీల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేశారు. ఈమేరకు ప్రధానమంత్రికి రాసిన లేఖలను హనుమకొండ సుబేదారిలోని పోస్టాఫీస్ వద్ద పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైలులో రిజర్వేషన్ బోగీలు పోగా, సాధారణ ప్రయాణికుల కోసం రెండు బోగీలు మాత్రమే కేటాయించారని, రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీతో రెండు బోగీలు ఏమాత్రం సరిపోవడం లేదని తెలిపారు. ప్రతి రైలులో సాధారణ ప్రయాణికుల కోసం ఐదు బోగీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈక్రమంలో బోగీల సాధనకు ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల పోరాటాన్ని చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమానికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హనుమకొండ జిల్లా చైర్మన్ అన్నమనేని అనిల్ చందర్‌రావు, సభ్యులు డాక్టర్ సుధాకర్, దామోదర్ మద్దతు తెలిపి ఉత్తరాలను పోస్టు చేశారు. కార్యక్రమంలో పి.సంతోష్ కుమార్, ఎస్.ప్రవీణ్ కుమార్, ఎస్.భాస్కర్, జి.సునీత, అనుముల మాధవి, మౌనిక, పి.విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, ప్రభ, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి



రామన్నపేట: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మత సామరస్యతను ఇనుమడింపచేసేలా భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవాలని వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్ సూచించారు. మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం, హిందూ, క్రైస్తవ మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సామూహిత ప్రార్థనల దృష్ట్యా సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 7గంటలకు వరకు మండిబజార్ దారిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. సమావేశంలో మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి, మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, వివిధ మతాల మత పెద్దలు పాల్గొన్నారు.

ఎంఐఎఫ్ మహిళలకు సన్మానం

న్యూశాయంపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న ముస్లిం ఇంటలెక్చువల్ ఫోరం (ఎంఐఎఫ్) మహిళా వింగ్ సభ్యులను నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, తదితరులు హనుమకొండలో సోమవారం సన్మానించారు. ఫోరం చైర్మన్ డాక్టర్ అనీస్ సిద్దీఖీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రానా సిద్దిఖీ, డాక్టర్ రజామాలిక్, వాహిద్ నాస్రీన్, మాషాఖ్ రబ్బానీ, సయ్యద్ అక్బర్, నదీమ్‌బేగ్, నుస్రత్ జహా, సర్తాజుల్‌వర, తస్లీమ్, రుక్సాన, అజీజ, అజీజా నాజ్‌నీన్, మోహిసిన, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

ఖిలా వరంగల్: కడుపు నొప్పి భరించలేక క్రిమిసంహార మందు తాగి ఆత్మహత్యకు యత్నించి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ సోమవారం మృతి చెందిందని ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. ఖిలా వరంగల్ తూర్పుకోట ముదిరాజ్ వీధికి చెందిన వాకేటి పద్మ (55) కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తూ.. గత ఏడాది నుంచి కడుపు నొప్పికి మందులు వాడుతోంది. కడుపు నొప్పి ఎంతకూ తగ్గకపోవడంతో సమస్య తీవ్రతను భరించలేక ఆదివారం క్రిమిసంహార మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఎంజీఎంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతిచెందింది. వాకేటి అనిల్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య వివరించారు.

మహిళ అదృశ్యం

ఖిలా వరంగల్: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ 100ఫీట్ల రోడ్డు వరంగల్‌కు చెందిన మతిస్థిమితం సరిగాలేని మహిళ సోమవారం అదృశ్యమైంది. ఇన్‌స్పెక్టర్ మల్లయ్య కథనం ప్రకారం క్రిస్టియన్ కాలనీకి చెందిన డోలి పద్మ ఇంటిలో.. మతిస్థిమితం సరిగాలేని ఇండ్ల మాధవి నివాసం ఉంటోంది. సోమవారం తెల్లవారుజామున పద్మ తన కుమార్తెను బస్సు ఎక్కించేందుకు వరంగల్ బస్టాండ్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా మాధవి కనిపించలేదు. ఆమె ఆచూకీ కోసం ఎంత వెతికినా జాడ కనిపించపోవడంతో మిల్స్‌కాలనీలో పద్మ ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కారు - బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

ఖిలా వరంగల్: వరంగల్ – నర్సంపేట రహదారిపై క్రిస్టియన్ కాలనీలో కారు అదుపు తప్పి బైక్‌ను ఢీకొట్టింది. దాంతో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, క్షతగాత్రుడిని వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. క్రిస్టియన్‌కాలనీలోని గరీబ్‌నగర్ చెందిన దున్నపోతుల జంపయ్య వ్యక్తిగత పనిమీద బైక్‌పై నగరానికి సోమవారం వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో అతడిని కారు వేగంగా ఢీకొట్టింది. దాంతో జంపయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. దున్నపోతుల కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

వరంగల్ చౌరస్తా: వరంగల్ గిర్మాజీపేట బొడ్రాయి 13వ వార్షికోత్సవాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించి విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ ప్రతినిధులు పెరుమాండ్ల పుల్లయ్య గౌడ్, సురేష్ గౌడ్, పడాల నర్సింగరావు, కోలా రమేష్, కూచన రాజకుమార్, సోమరౌతి సత్యనారాయణ, వేముల సోమేశ్వర్, కోల సురేష్, ఆడెపు సుధాకర్, కోల కిరణ్, వేముల శ్రీధర్, కూచన క్రాంతికుమార్, బోడకుంట్ల సాంబయ్య, ఆడెపు సంతోష్, వేముల పవన్, కూచన వినోద్ కుమార్, సోమరౌతి విజయ్ భరత్, రత్నసాగర్, పి.భరత్, బబ్లూ, రమేష్, అరుణ్ పాల్గొన్నారు.


'మల్లికాంబ'కు బస్సు, వ్యాన్ బహూకరణ



కార్యక్రమంలో నిర్వాహకులు, చిన్నారులు

హన్మకొండ అర్బన్: అమెరికా వర్జీనియాలోని నోట్ ఎన్ బీట్స్ అనే సంగీత పాఠశాల అధినేత వీణా పందిరి బహూకరించిన బస్సు, వ్యాన్‌లను నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి అందజేశారు. ఈమేరకు అమెరికా నుంచి సోమవారం వారు వర్చువల్‌గా వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీణా పందిరి మాట్లాడుతూ మల్లికాంబలోని చిన్నారులను రోజు ఇంటి నుంచి కేంద్రానికి తీసుకువచ్చి, మళ్లీ ఇంటికి తీసుకెళ్లేందుకు, అలాగే, హాస్టల్‌లోని పిల్లలకు అత్యవసర సమయంలో ఆస్పత్రికి తరలించేందుకు, ఉల్లాసం కోసం విహారయాత్రలకు తీసుకెళ్లేందుకు బస్సు, వ్యాన్‌లను అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ మల్లికాంబ ఆశ్రమానికి తమ సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నోట్ ఎన్ బీట్స్ వారికి మల్లికాంబ సంస్థ నిర్వాహకురాలు బండా రామలీల ధన్యవాదాలు తెలిపారు. మల్లికాంబ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.


టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యార్థికి పరీక్ష సామగ్రి అందజేస్తున్న వంశీ

కాశిబుగ్గ: లేబర్‌కాలనీలోని క్రిస్టియన్‌కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 64మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామగ్రిని బొమ్మగళ్ల యాదగిరి మెమోరియల్ సర్వీస్ సభ్యుడు బొమ్మగళ్ల వంశీ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. తన తండ్రి బొమ్మగళ్ల యాదగిరి (ఆర్టీసీ ఉద్యోగి) జ్ఞాపకార్థంగా విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజేందర్, రామకృష్ణ, వాసు, విక్రమ్, నాగరాజు, గోపి, చిక్కి, హెచ్‌ఎం కృష్ణయ్య, ఉపాధ్యాయులు దేవరాజు, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, రాజయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

హజ్ బోర్డు చైర్మన్‌కు శుభాకాంక్షలు



స్వాగతం పలుకుతున్న ముస్లిం నాయకులు

రామన్నపేట: తెలంగాణ రాష్ట్ర హజ్ బోర్డు చైర్మన్‌గా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషాను మైనార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి రహత్ ఫర్వీన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఖాజాపాషా, డిస్ట్రిక్ట్ మైనార్టీ వైస్ చైర్మన్ మహమ్మద్ జమిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఖుస్రూపాషాకు స్వాగతం

కాజీపేట రూరల్: కాజీపేట హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా పీఠాధిపతి సయ్యద్ గులామ్ అఫ్జల్ బియాబానీ (ఖుస్రూపాషా).. తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌గా హైదరాబాద్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించి అనంతరం తొలిసారిగా సోమవారం రాత్రి నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బాపూజీనగర్ కడిపికొండ బ్రిడ్జి వద్ద ఆయనకు ముస్లిం మత పెద్దలు, వివిధ మసీదుల కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.


మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



అభివాదం చేస్తున్న నాయకులు

నయీంనగర్: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటును విస్మరించిందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల లోపు కార్పొరేషన్ ఏర్పాటుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టత ఇవ్వాలని అన్నారు. లేకుంటే హైదరాబాద్‌లో సింహగర్జన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, సంఘం నాయకులు ఎడ్ల రవి, బండి సంజీవ్, రవికుమార్, శ్రీధర్‌రావు, కేడల పద్మ, కుమారస్వామి, రాము పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనందించాలి



విద్యారణ్యపురి: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలని సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల అధినేత (చైర్మన్) నారాయణరెడ్డి సూచించారు. హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాల వార్షికోత్సవం ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు. వార్షికోత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పాక వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు లాస్య, లుసిత, రవళి, కీర్తన, నాగేశ్వర్, సంతోష్, అనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

డీసీపీ బారిపై చర్య తీసుకోవాలి



సీపీకి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

నయీంనగర్ / వరంగల్ క్రైం: వరంగల్ ఎస్‌ఎస్‌ఎం క్లబ్ వద్ద ఆదివారం జరిగిన రాష్ట్ర మంత్రుల అధికారిక కార్యక్రమం కవరేజ్‌కు వెళ్లిన జర్నలిస్టులపై వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ అబ్దుల్ బారి అనుచిత వ్యాఖ్యలు చేశారు. అందుకు నిరసనగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, జర్నలిస్ట్ యూనియన్ల ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ప్రెస్ క్లబ్ నుంచి కమిషనరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కమిషనరేట్‌లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను కలిసి ఇటీవల జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను వివరించారు. డీసీపీ బారి నుంచి జర్నలిస్టులకు పలుమార్లు చేదు అనుభవం ఎదురైందని, జర్నలిస్టులను దూషించిన ఆయన భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని జర్నలిస్ట్ సంఘాల నేతలు సీపీ దృష్టికి తీసుకెళ్లారు. వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా సమాధానంపై సంతృప్తి చెందని జర్నలిస్టులు డీసీపీ బారి క్షమాపణ చెప్పే వరకూ ఆందోళనలు విరమించేది లేదని ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు నితీష్, శ్యామ్, అజయ్, తదితరులు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు.

వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించండి

హన్మకొండ చౌరస్తా: మహిళలకు 35శాతం రిజర్వేషన్ల ప్రాతిపదికన వరంగల్ ఎంపీ టికెట్‌ను తనకే కేటాయించాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మోసెస్‌పాల్ ఆనంద్ సతీమణి, సెయింట్ పాల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డు సునీత కోరారు. ఈమేరకు పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. హనుమకొండ లష్కర్‌బజార్‌లోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా తమ పాఠశాలలో అనేక మంది పేదలకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా కొనసాగుతున్నట్లు గుర్తుచేశారు. విద్యావేత్తగా సమాజం పట్ల అవగాహన కలిగిన తనకు టికెట్ కేటాయించాలని కోరారు. సమావేశంలో సునీత్ వెంట ఆమె భర్త మోసెస్‌పాల్ ఆనంద్ ఉన్నారు.

ఎంపీగా అవకాశం ఇవ్వండి

నయీంనగర్: కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు అనుభవించిన సీనియర్ నాయకుడు శివరాశి ప్రసాదరాజుకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను కేటాయించాలని మాజీ కార్పొరేటర్ రాజేందర్, రాష్ట్ర సేవాదళ్ ఇన్‌స్పెక్టర్ పల్లపు యాదగిరి, మాజీ కార్పొరేటర్ స్వామి చరణ్, మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ పూర్ణచందర్ కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఐదు దశాబ్దాలుగా సేవ చేస్తూ అన్ని అర్హతలు, అపారమైన అనుభవం ఉన్న ప్రసాద్‌రాజుకు టికెట్ ఇస్తే గెలుపు ఖాయమని అన్నారు.

సంక్షిప్తంగా

రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

కాజీపేట: కాజీపేట పట్టణం విష్ణుపురి కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విద్యార్థికి లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్.నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితుడికి సభ్యులు చేయూతనందించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో చార్టెడ్ అధ్యక్షుడు డాక్టర్ పీవీ.మల్లికార్జున్ రావు, సంఘం కార్యదర్శి బి.జగదీష్ బాబు, జి.రఘు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన మాజీ చైర్మన్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



హసన్‌పర్తి: ఎర్రగట్టు గుట్ట వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పిట్టల సదానందం కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పిట్టల సదానందం ఇటీవల మృతి చెందారు. ఈమేరకు హసన్‌పర్తిలోని మృతుడి కుమారుడు అరవింద్, సోదరులు పిట్టల కుమారస్వామి, పిట్టల రాజు, పిట్టల ముక్తీశ్వర్‌ను అరూరి రమేష్ ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్, అనిల్, తదితరులు ఉన్నారు.

నవ సమాజ నిర్మాణానికి కృషి

ఖిలా వరంగల్: పిల్లల బంగారు భవిష్యత్తు కోసం నవ సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని స్పోర్ట్స్ సంస్థ ప్రతినిధి సదానందం పిలుపునిచ్చారు. ఖిలా వరంగల్ మధ్యకోటలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవ జీవన శైలిలో మార్పు కావాలంటే తమ దినచర్యలో ఆటలు ఒక భాగం కావాలని అన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. సమావేశంలో రమేష్, రాజేందర్, బండి చందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నదానం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండకు చెందిన సుష్మిత పటేల్ – అభిలాష్ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా పెద్దమ్మగడ్డ శివారులోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం దుప్పట్ల పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఒడిశాల వరుణ్‌గౌడ్, ఒడిశాల సాయిరాంగౌడ్, చింత నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.